RNI No - APTEL/2022/81596

# జనోదయ

janodaya

కరీంనగర్ శనివారం 18.04.2026 సంపుటి : 03 సంచిక : 132 పేజీలు : 08 వెల : రూ.5

తెలుగు దినపత్రిక

Karimnagar Saturday 18.04.2026 Volume: 03 Issue 132 Pages 08 Cost 5/




# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

## బిల్లుకు అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230



**న్యూఢిల్లీ:** మహిళా రిజర్వేషన్ బిల్లులో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లుకు మూడింట రెండు వంతుల మెజారి టీ అవసరం కాగా, ఓటింగ్ ప్రక్రియలో 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 మంది ఓటు వేశారు. దీంతో మెజారిటీకి అవసరమైన 352 మంది సభ్యుల బలం లేకపోవడంతో బిల్లు వీగిపోయినట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఆ వెంటనే డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026ను వెనక్కి తీసుకున్నట్టు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు.

### బిల్లు వీగిపోవడం చారిత్రాత్మకం : రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 17 :** లోక్‌సభలో చోటుచేసుకున్న తాజా పరిణామాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. విపక్ష నేతలందరూ ఏకమై ఒక 'జాతీయ విపత్తును' నివారించారని సీఎం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్య మంత్రి తన సందేశంలో ప్రధానంగా మూడు అంశాలను ప్రస్తావిం చారు. భారత దేశ ప్రజాస్వా మ్య చరిత్రలో ఇది చిరస్థాయిగా నిలిచిపోయే ఒక మరపురాని రోజని సీఎం అభివర్ణించారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి రావడంపై రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతే ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు.

### నేడు కేంద్ర క్యాబినెట్ అత్యవసర భేటీ

**ఢిల్లీ, ఏప్రిల్ 17 :** ఢిల్లీ వేదికగా నేడు(శనివారం) జరగనున్న కేంద్ర కేబినెట్ అత్యవసర భేటీ యావత్ దేశాన్ని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాలు, దేశీయ ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకోబోయే నిర్ణయాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# గిల్.. జిగేల్

### గుజరాత్‌ను గెలిపించిన కెప్టెన్

### కోల్‌కతాకు ఐదో ఓటమి

### గ్రీన్ పోరాటం వృథా

**రెండు ఓటములతో ఈ ఐపీఎల్‌ను ఆరంభించిన గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం నిలకడగా దూసుకెళ్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (50 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 86) కళాత్మక బ్యాటింగ్‌తో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 5 వికెట్ల తేడాతో నెగ్గిం ది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందు గా కోల్ కతా 20 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌటైంది. కామెరూన్ గ్రీన్ (55 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్లతో 79), పోవెల్ (20 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 27) మాత్రమే రాణించారు. ఛేదనలో గుజరాత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 181 పరుగులు చేసింది. బట్లర్ (25), సుదర్శన్ (22) రాణించారు.ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా గిల్ నిలిచాడు.ఓ మాదిరి ఛేదనను గుజరాత్ ఆత్మవిశ్వాసంతో ఆరంభించింది. అయినా కేకేఆర్ బౌలర్లు మధ్య ఓవర్లలో కట్టడి చేసేందుకు ప్రయత్నించారు. మ్యాచ్‌ను కాపాడుకునేందుకు చివరి ఓవర్ వరకు పోరాడినా టైటాన్స్‌దే పైచేయి అయ్యింది.**



4లో..

### మౌలిక సదుపాయాలకు

# ప్రభుత్వం పెద్దపీట

### పాతబస్తీలో పర్యాటక రంగాన్ని మరింత మెరుగు పరుస్తాం

### ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**జనోదయ : రాజేంద్రనగర్**

ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ మాటలతో కాకుండా ఆచరణలో అభివృద్ధిని చేసి చూపిస్తామని ఐటీ.పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మైలార్దేవ్ పల్లి నుండి శాస్త్రి పురం మీదుగా వట్టేపల్లి వరకు నిర్మించిన ఆర్‌ఓబి (రైల్వే ఓవర్ బ్రిడ్జి) ప్రారంభోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. శుక్రవారం ఉదయం నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, రహమత్ బేగ్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ లతో కలిసి మంత్రి రిబ్బన్ కట్ చేసి వాహనాల రాకపోకలను ప్రారంభించారు. 490 మీటర్ల పొడవు, నాలుగు లైన్లతో, 71 కోట్ల రూపాయలతో నిర్మితమైన ఈ బ్రిడ్జి ప్రజలకు అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ప్రారంభోత్సవ అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... హైదరాబాదులో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం ఈ బ్రిడ్జి పనులను పూర్తి చేయలేకపోయిందని గుర్తు చేశారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. టూరిస్టులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేసి పర్యాటకపరంగా పాతబస్తీ రూపురేఖలను మారుస్తామని చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించిన ప్రభుత్వానికి, మంత్రికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.

# బీసీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు

### మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, ఏప్రిల్ 17 :** బీసీ సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి , బీసీ గురుకులాల సెక్రెటరీ సైదులు , ఎండీ మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావే శంలో పలు కీలక అంశాలపై చర్చించారు. బీసీ సంక్షేమ శాఖలో పెండింగ్ అంశాలపై ఈ సమీక్షా సమావేశంలో చర్చించామని పేర్కొన్నారు. బీసీ విదేశీ విద్యానిధికి సంబంధించి లబ్ధిదారుల ఎంపికపై సమావేశంలో మాట్లాడామని తెలి పారు.బీసీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీసీ గురుకు లాల్లో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను సత్కరించాలని నిర్ణయించామని అన్నారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల అద్దెలు ఎప్పటిక ప్పుడు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడిం చారు. వచ్చే విద్యా సంవత్సరం సమయానికి విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు చేరాలా చర్యలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. కాటమయ్య రక్షణ కవచాలను.. శిక్షణ ఇచ్చిన వారికి కిట్స్ అందజేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# హరివంశ్ హ్యాట్రిక్

### రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్‌గా మూడోసారి ఎన్నిక



**న్యూఢిల్లీ:** హరివంశ్ హ్యాట్రిక్ కొట్టారు. మూడోసారి ఆయన రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్‌గా ఎన్నికయ్యారు. సభాపక్ష నేత జేపీ నడ్డా తీర్మానం పాస్ చేయగా .. హరివంశ్ ఎన్నిక ప్రక్రియ లాంఛనంగా పూర్తి అయ్యింది. మోజువాణీ ఓటు ద్వారా డిప్యూటీ చైర్మెన్ నియామకం జరిగింది. హరివంశ్‌ను ఎన్నుకునేందుకు అయిదు తీర్మానాలను పాస్ చేశారు. ఏప్రిల్ 9వ తేదీన రాజ్యసభ సభ్యుడిగా హరివంశ్ రెండో టర్మ్ ముగిసింది.దీంతో డిప్యూటీ చైర్మెన్ పోస్టు ఖాళీ ఏర్పడింది. రాజ్యసభ్య వ్యవహారాల ప్రకారం రూల్ 7 కింద చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ .. డిప్యూటీ చైర్మెన్ కోసం ఎన్నిక నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్.. రాజ్యసభకు హరివంశ్‌ను నామినేట్ చేశారు. మూడోసారి డిప్యూటీ చైర్మెన్‌గా గెలిచిన హరివంశ్‌కు ప్రధాని మోదీ, విపక్షనేత ఖర్గు కంగ్రాట్స్ తెలిపారు. రాజ్యసభ చరిత్రలో ఓ నామినేటెడ్ సభ్యుడు డిప్యూటీ చైర్మెన్‌గా ఎన్నిక కావడం ఇదే తొలిసారి. గతంలో హరివంశ్ జర్నలిస్టుగా చేశారు. విపక్షాలకు తగిన సమయాన్ని డిప్యూటీ చైర్మెన్ కేటాయిస్తారని భావిస్తున్నట్లు ఖర్గే చెప్పారు. హరివంశ్ ఎన్నికపై తీర్మానం పాస్ చేసిన సమయంలో సమాజ్‌వాదీ పార్టీ, టీఎంసీ వాకౌట్ చేశారు.

### మెజీషియన్ ఆఫ్

# బాలాకోట్.. డిమానిటైజేషన్.. సింధూర్

### మోదీపై రాహుల్ గాంధీ విమర్శలు



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీని ఓ ఇంద్రజాలకుడితో పోల్చారు రాహుల్ గాంధీ. శుక్రవారం లోక్‌సభలో ఆయన రాజ్యాంగ సవరణ బిల్లులపై మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బాలాకోట్ దాడులు.. డీమానిటైజేషన్.. ఆపరేషన్ సింధూర్ ఇంద్రజాలకుడు మోదీ అని రాహుల్ విమర్శలు చేశారు. దీంతో బీజేపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. రాహల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డిమాండ్ చేశారు. మోదీపై చేసిన వ్యాఖ్యలు ఖండించదగ్గవని ఆయన అన్నారు.రాహుల్ తన ప్రసంగంలో పదేపదే మెజీషియన్ అన్న పదాన్ని వాడారు. ప్రధాని మోదీని ఉద్దేశించేందుకు ఆయన ఆ పదాన్ని వాడారు. అయతే స్పీకర్ ఓం బిర్లా ఆయనకు వార్నింగ్ ఇచ్చారు. ఇలాగే మాట్లాడితే అవకాశం ఇవ్వనున్నారు. దీంతో ఆ పదాన్ని వాడబోనని రాహుల్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో మహిళా సాధికారత సంబంధం లేని అంశమని రాహుల్ అన్నారు. ఇది కేవలం దేశ ఎన్నికల మ్యాప్‌ను మార్చే అంశమన్నారు. కుల గణనను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. దళితులు, ఓబీసీలకు ఎటువంటి ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు.

### కాళేశ్వరం ప్రాజెక్టుపై

# ఎలాంటి దురుద్దేశం లేదు

### మంత్రి ఉత్తమ్



**ఢిల్లీ, ఏప్రిల్ 17 :** కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు.శుక్రవారం ఢిల్లీ వేదికగా మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు.గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు.కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు.

జనోదయ



# ఏనుమాముల మార్కెట్ వద్ద ట్రాఫిక్ కష్టాలు

**-రోడ్డు ఆక్రమణలతో నిత్యం ఇబ్బందులు**

**-మార్కెట్ ప్రధాన గేట్, బాలాజీనగర్ సర్కిల్ వద్ద నిలిచిపోతున్న వాహనాలు**



**జనోదయ : వరంగల్ ప్రతినిధి:**

ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చింది. మార్కెట్ ప్రధాన గేట్ వద్ద ఉన్న హోటల్ ముందు, రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపివేయడం, వ్యాపారులు మిర్చి, పసుపు వివిధ సరుకులు రోడ్డు పైనే విక్రయించే దందా సాగించడంతో ట్రాఫిక్‌కు పూర్తిగా అంతరాయం ఏర్పడుతోంది. బాలాజీనగర్ సర్కిల్ వద్ద ఇరానీ చాయ్ హోటల్ వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతో నిత్యం వాహనాల రద్దీ ఏర్పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చిరు వ్యాపారులు, కమర్షియల్ షాపుల యజమానులు రోడ్డును ఆక్రమించడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏనుమాములలో ఇండస్ట్రియల్ ఏరియాతో పాటు ఆసియాలోనే పెద్ద మార్కెట్ ఉండటంతో రైతులు లారీలు, డీసీఎం, ట్రాక్టర్లలో భారీ ఎత్తున సరుకులు తీసుకువస్తున్నారు. కాశిబుగ్గ నుండి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వరకు రోడ్డు నిత్యం రద్దీగా ఉంటోంది. రోడ్డు ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ నియంత్రణ కష్టంగా మారిందని, తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనాదారులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మోడీ హటావో- కిసానోకు బచావో

**-నేడు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా**

**-జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్ పటేల్**



**జనోదయ : వరంగల్ ప్రతినిధి:**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 'మోడీ హటావో–కిసానోకు బచావో' నినాదంతో నేడు 18న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద యూత్ కాంగ్రెస్ మహాధర్నా చేపట్టనున్నట్లు వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ పటేల్ తెలిపారు. శుక్రవారం నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ అధ్యక్షతన జరిగిన యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం కొరివి పరమేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విదేశీ శక్తులకు తలొగ్గి వ్యవసాయ రంగాన్ని తాకట్టు పెడుతోందని, రైతుల పక్షాన రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. రైతులకు గిట్టు బాటు ధర వచ్చేలా పార్లమెంట్‌లో చట్టం చేయాలని, రైతుల కు న్యాయం జరగని చట్టాలను మోడీ ప్రభుత్వం వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ.. నేడు హైదరాబాద్ మహాధర్నాలో నర్సంపేట నియోజకవర్గం నుండి భారీగా పాల్గొని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లగౌడ్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు పూరషోత్తం సురేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, పట్టణ ఉపాధ్యక్షులు మహమ్మద్ సల్మాన్, వనపర్తి శోభన్ కుమార్, లక్క విజేందర్ పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలి

**ఎస్సీ హోదాపై సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ మట్వాడ సెంటినరీ చర్చిలో నిరసన**

**జనోదయ : వరంగల్ ప్రతినిధి:**



దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తీవ్రంగా ఖండిస్తూ.. వరంగల్ క్రిస్టియన్ సొసైటీ ఆధ్వర్యంలో 25వ డివిజన్ మట్వాడ, మండి బజార్ నిజాంపురంలోని సెంటినరీ ట్రినిటీ బాప్టిస్ట్ చర్చి వద్ద నిరసన తెలిపారు. నిరసనకు కారణం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25కు విరుద్ధంగా ఈ తీర్పు ఉందని, దళిత క్రైస్తవుల మనోభావాలను గాయపరిచేదిగా ఉందని వరంగల్ క్రిస్టియన్ సొసైటీ చైర్మన్ బి. వినయ్ కుమార్ తెలిపారు. ఈ తీర్పును క్రైస్తవ సమాజం పూర్తిగా వ్యతిరేకిస్తుందని ఆయన పేర్కొన్నారు. అధ్యక్షులు రెవరెండ్ గంధం అరుణ్ జేమ్స్ మాట్లాడుతూ.. ఈ తీర్పు దళిత క్రైస్తవుల్లో భయాన్ని కలిగిస్తోందని, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. జనరల్ సెక్రెటరీ రెవరెండ్ ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ.. ఈ తీర్పు రెండు తెలుగు రాష్ట్రాల్లో దళిత క్రైస్తవులను ఆందోళనకు గురిచేస్తోందని, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సమాలోచన చేసి న్యాయం చేయాలని కోరారు. ఆర్గనైజింగ్ సెక్రెటరీ రెవరెండ్ సాల్మన్ రాజు మాట్లాడుతూ.. క్రైస్తవులపై, పాస్టర్లపై, చర్చిలపై దాడులు జరుగుతున్న సమయంలో ఈ తీర్పు మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు. కోశాధికారి రెవరెండ్ గాబ్రియల్ పాల్ మాట్లాడుతూ.. హైకోర్టు సమావేశం చేసి తగిన న్యాయం చేయాలని కోరారు. అధ్యక్షులు ఇసంపెల్లి అబ్రహం మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రకారం ఎవరైనా ఏ మతమైనా స్వీకరించవచ్చని, దళితులుగా క్రైస్తవ్యం స్వీకరించడంలో తప్పేముందని ప్రశ్నించారు. అధికార ప్రతినిధి జన్ను ప్రభాకర్ మాట్లాడుతూ.. ఒక చేత బైబిల్, మరో చేత రాజ్యాంగం పట్టుకొని హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణ ఉమ్మడి వరంగల్ జిల్లా దళిత క్రైస్తవులు 20-04-2026 సోమవారం ఉదయం 10 గంటలకు హనుమకొండ హంటర్ రోడ్ లోని అభిరామ్ గార్డెన్‌లో సమావేశం కావాలని అధ్యక్షులు అరుణ్ జేమ్స్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరై దళిత క్రైస్తవుల పక్షాన పోరాడతారని తెలిపారు. పాస్టర్లు, ఫాదర్స్, మిషనరీలు, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూపాక యాకోబు, నలగంటి విల్సన్, లేవి, సిహెచ్ రాజు పాల్గొన్నారు.

# అంబులెన్స్ వచ్చేలా దారి విశాలంగా ఉంచుకోవాలి

**- మేయర్ మహంకాళి స్వామి**



**జనోదయ, గోదావరిఖని, ఏప్రిల్ 17:**

ఆపత్సమయంలో ఏ వీధిలోకైనా అంబులెన్స్ వచ్చేలా ఇంటి ముందు దారి విశాలంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా శుక్రవారం 33 వ డివిజన్ అన్నపూర్ణ కాలనీ లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ మెరుగు భూలక్ష్మి తో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా పలు వీధులలో స్థానికులు రోడ్డు మీదకు వచ్చేలా ఇంటి ముందుకు ర్యాంప్ నిర్మించడం, ఇంటి ముందు పిచ్చి చెట్లు పెరుగుతున్నా పట్టించుకొకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అంబులెన్స్ ,ఆటో లు కూడా రాలేనశీతగా దారి ఇరుకుగా మారిన నేపథ్యంలో పిచ్చి చెట్లు తొలగించి , అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేయించారు. కాలువల్లో నిండిన పూడికను తొలగింపజేసి మురుగు నీరు నిలువ ఉండకుండా సాఫీగా ప్రవహించడానికి మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బంది సహకారంతో మార్గం సుగమం చేయించారు. మేర కాలనీలో ఉన్న పెద్ద కాలువలో చైన్ జె సి బి తో పూడిక తొలగింపు పనులను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్.ఇ. గురువీర, ఇ. ఇ. పి.వి.రామన్, డి.ఇ షాబాజ్, ఆఫ్తాబ్, ఎ ఇ తేజస్విని, మీర్, టి పి ఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, మెప్మా ఆర్‌పిలు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

**ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్**

**జనోదయ : మంథని,ఏప్రిల్ 17:**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సర్వేలో భాగంగా రామగిరి మండలంలోని ఆదివారంపేట, రాజాపూర్ గ్రామంలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు.జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా ఆదివారంపేట,రాజాపూర్ గ్రామంలో సర్వే చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను,గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు.తొలి విడతలో కుటుంబ యజమాని పేరు,సభ్యులు వారి విద్యా అర్హతల గురించి,చదువు మానేసిన,ఉన్నత చదువులు,వృత్తివిద్య కోర్సులు,ఉద్యోగం,స్వయం ఉపాధి,వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో,ఎన్ని గంటలు పని చేశారో,ఎంత వేతనం



పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ఇల్లందుల సంజీవ్,పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, పంచాయతీ సెక్రటరీలు మెండే వేణు గోపాల్,దాసరపు కిరణ్,ఆశా వర్కర్లు, కాదాసి స్వప్న,సంధ్యా,అంగన్వాడి టీచర్లు ఇల్లందుల లలిత,కారోబార్ పరశురాములు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వర్కింగ్ జర్నలిస్టులకు మాత్రమే

# అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలి

●జర్నలిజంతో సంబంధం లేని వారిని అనర్హులుగా గుర్తించాలి
●జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్

**జనోదయ , హనుమకొండ, ఏప్రిల్ 17:** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులకు మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం(జె ఎస్ ఎస్ రిజిస్టర్ నెంబర్ 914/2015) రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వర్కింగ్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడి టేషన్ కార్డుల విషయంలో కలెక్టర్, డి పి ఆర్ ఓ, కమిటీ సభ్యులు ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పనిసరిగా ఫీల్డ్ మీద పనిచేసే వాళ్ళని మాత్రమే గుర్తిం చి కార్డులు జారీ చేస్తే మంచిదని అభిప్రాయప డ్డారు.సర్క్యులేషన్ ప్రాతి పదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తారని పేర్కొన్నారని,జర్నలి స్టులెవరికీ అన్యాయం జరగకుండా చూడాలని అన్నారు. జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారికి అక్రిడిటేషన్లు జారీ కాకుండా యూనియన్ బాధ్యులు జాగ్రత్త వహించాలని సూచించారు. నకిలీ జర్నలిస్టులకు కార్డులు అంద కుండా అడ్డుకోవాలని అన్నారు. జర్నలిస్టులు ఉన్నత వర్గాలు కాదని, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందే విధంగా పాటుపడా లనేదే తమ సంఘం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా జె ఎస్ ఎస్ కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు కూడా వైద్య సదుపాయాన్ని కల్పించాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలనీ, విద్యా సంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని, ఆర్టీసీ, రైల్వేలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.



# కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షిని కలిసిన అడుప మహేష్

-నామినేటెడ్ పదవి ఇవ్వాలని వినతి
-సానుకూలంగా స్పందించిన ఇంచార్జి మీనాక్షి నటరాజన్



**జనోదయ , వరంగల్ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి సమర్పించారు. ఈ సందర్భంగా అడుప మహేష్ మాట్లాడుతూ.. గత 26 ఏళ్లుగా తాను కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లినట్లు వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తనపై అనేక అక్రమ కేసులు బనాయించి బైండోవర్లు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం తాను చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవి ఇప్పించాలని మీనాక్షి నటరాజన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సానుకూలంగా స్పందించారని, పార్టీ ముఖ్య నేతలతో మాట్లాడి రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పోస్ట్ ఇప్పిస్తానని హామీ ఇచ్చినట్లు మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సొరం అభిలాష్, కోగిల సుధాకర్, ఆదివాసి సోషల్ మీడియా ఇంచార్జ్ పులిచెరి రాధాకృష్ణ పాల్గొన్నారు.

### బీజేపీ పాలనలో

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం

-దళితులపై అకృత్యాలు ఆగలేదు - ఎఐడిఆర్ఎం నేతలు
-వరంగల్‌లో డి.హెచ్.పి.ఎస్ రెండవ రాష్ట్ర మహాసభలు ప్రారంభం
-ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్







**జనోదయ : వరంగల్ ప్రతినిధి:** బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, 76 ఏళ్ల స్వతంత్ర పాలనలో నేటికీ దళితులపై అకృత్యాలు ఆగడం లేదని ఆల్ ఇండియా దళిత్ రైట్స్ మూవ్‌మెంట్ (ఎఐడిఆర్ఎం) జాతీయ అధ్యక్షులు ఎ. రామ్మూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎస్. నిర్మల్ అన్నారు.శుక్రవారం వరంగల్ నగరంలో దళిత హక్కుల పోరాట సమితి (డి.హెచ్.పి.ఎస్) రెండవ రాష్ట్ర మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇస్లామీయా గ్రౌండ్ నుండి పోచంమైదాన్ అబ్బాస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. బందేల నర్సయ్య హాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు ఏసు రత్నం అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఎఐడిఆర్ఎం జాతీయ అధ్యక్షులు ఎ. రామ్మూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎస్. నిర్మల్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాలనరసింహ హాజరై ప్రసంగించారు. అనంతరం రామ్మూర్తి, నిర్మల్ మాట్లాడుతూ.. దళితులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, సమానత్వం, సామాజిక న్యాయం, కుల నిర్మూలన కాగితాలకు పరిమితమయ్యాయని అన్నారు. రాజ్యాంగ సంస్థలు బలిపీ నపడుతున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు. సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల వల్ల రిజర్వేషన్లు ప్రమాదంలో పడ్డాయని, దళితులపై దాడులు, కులవివక్ష, భూమి సమస్యలు రాజ్యాంగ ఆత్మకు విరుద్ధంగా జరుగుతున్నాయని తెలిపారు.

ప్రధాన డిమాండ్లు: 1. ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి. 2. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం ఆపాలి. 3. దళిత యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి హామీపై స్పష్టమైన విధానాలు ప్రకటించాలి. 4. పెద్ద కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు, విద్యా సంస్థల్లో సామాజిక న్యాయం అమలు చేయాలి.

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో దళితులపై అగ్రకుల పెత్తందారుల దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని, భూమి ఆక్రమణలు, సామాజిక బహిష్కరణలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వల్ల రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ హక్కులు క్షీణిస్తున్నాయని తెలిపారు. ఈ బహిరంగ సభలో డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్కే బాషుమియా, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, డి.హెచ్.పి.ఎస్ నేతలు బోయిని అశోక్, నలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

### డీజీపీ శివధర్ రెడ్డి



**సిద్దిపేట , ఏప్రిల్ 17 :** రోడ్డు భద్రతపై ప్రజలకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గజ్వేల్ మ హతి ఆడిటోరియంలో శుక్రవారం 'అరైవ్ అలైవ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ శివధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హైమావతి, కమిషనర్ రష్మీ పెరుమాళ్, ట్రైనీ ఐపీఎస్ ఆయేషా ఫాతిమా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. మనల్ని మనం కాపాడుకుందామనుకునే లోపే ప్రమాదం జరిగిపో తుందని తెలిపారు. వాహనాలు లెఫ్ట్ నుంచి ఓవర్ టెక్ చేయ డం చాలా తప్పు, ప్రమాదమని హెచ్చరించారు. వాహనాలు రోడ్డుకు ఎడమ వైపునకు మాత్రమే నడపాలని సూచిం చారు.రైట్ సైడ్ నుంచి ఓవర్ టేక్ చేసిన తర్వాత తిరిగి లెఫ్ట్ సైడ్‌కి వచ్చేయాలని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మీరే వాహనాన్ని నడపడమే కాదని.. ఎదుటి వారి డ్రైవింగ్‌ను కూడా పరిశీలించాలని చెప్పుకొచ్చారు. హైవే మీద వాహ నంతో వెళ్లే వారికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. ఫోర్ వీల్లర్ నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకో వాలని సూచించారు. ఆటో డ్రైవర్లు కాకి యూనిఫాం ధరించి ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషించదగ్గ విషయ మని అన్నారు. ఆటో వాళ్లు వారి గౌరవ ప్రతిష్ఠలను కాపా డుకోవాలని మార్గనిర్దేశం చేశారు. సమాజంలో మీ మీద గొప్ప నమ్మకం ఉందని తెలిపారు. రోడ్డు భద్రతలపై ఎక్కడి నుంచో వచ్చి తాము చెప్పాల్సిన అవసరం లేదన్నారు. మీకు మీరుగా బాధ్యత కలిగి ఉండాలని.. చేయి పోయిన, కాలు పోయిన సరిపెట్టుకోవచ్చు కానీ ప్రాణం పోతే తిరిగిరాదనే విషయాన్ని వాహనదారులు గుర్తుంచుకోవాలని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోవాలి

**పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మానయ్య**

**జనోదయ : అందోల్**



ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకో వడంలేదని సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కార్యక్రమం చేపడ తామని పిఆర్టియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య అన్నారు. టీజీఈ జెఏసి పిలుపు మేరకు జోగిపేట ఉపాధ్యాయులు భోజన విరామ సమ యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలి పారు. ఈ సందర్భంగా ఆకుల మాన య్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పిఆర్సీ ప్రకటించే వరకు ఉద్యమాలు కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మం జూరు చేయాలన్నారు. పెన్షనర్ల పెం డింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు, సి పిఎస్ రద్దు గావిస్తూ పాత పెన్షన్ వర్తింప చేయాలన్నారు ఈ నాలుగు సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పం దించి పరిష్కరించాలన్నారు. అనంతరం ఆందోలు తహసిల్దార్ మధుకర్ రెడ్డికి విజ్ఞాపన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ అందోల్ పిఆర్టియు అధ్యక్షులు నరోత్తం కుమార్, ప్రధాన కార్యదర్శి మాయ చారి, జిల్లా బాధ్యులు జంగింటి అనిల్ కుమార్, మంజా నాయక్, త్రినా థరావు, రమేష్ కుమార్ ,చంద్రశేఖర్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రేమించి గర్భవతిని చేసి.. ఇప్పుడు నాకు ఎలాంటి సంబంధం లేదంటున్న కానిస్టేబుల్



**జనోదయ , జైపూర్, ఏప్రిల్ 17**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన సోతుకు సాయిరాజ్ వయసు 27 సంవత్సరాలు ఎస్ సి మాల ( కానిస్టేబుల్) అదే గ్రామానికి చెందిన కురిసింగా నీలిమ వయసు 33 తండ్రి పోచయ్య ఎస్ టీ కోయను ప్రేమించి గర్భవతిని చేసి రెండు రోజుల క్రితం బాబు జన్మిం చాడు.ఇప్పుడు ఆ బాబుకు నాకు ఎలాంటి సంబంధం లేదు అని మోసం చేశాడని ఆరోపిస్తూ, బాధితురాలు తన బాబు తో కలిసి సోతుకు సాయిరాజ్ ఇంటి ముందు నిరసన చేపట్టింది. అయితే,సాయి రాజ్ కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. బాధితురాలు నీలిమ తనకు తనకు పుట్టిన బాబుకు న్యాయం చేయాలని వేడుకుంది.

# గోల్డెన్ అవర్‌లో మీ సహాయం...ఒక ప్రాణానికి అండ

**- గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**

**జనోదయ, గోదావరిఖని, ఏప్రిల్ 17:**



రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం ప్రజల ప్రాణరక్షణలో అత్యంత కీలకమైన "గోల్డెన్ అవర్" ప్రాము ఖ్యతను దృష్టిలో ఉంచుకొని గోదావరి ఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసే నారెడ్డి ఆధ్వర్యంలో గోల్డెన్ అవర్ స్పందన, ప్రమాదాలు, అత్యవసర పరిస్థి తుల్లో మొదటి గంటలో తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అవగాహన కల్పిం చారు. ముఖ్యంగా ఫస్ట్ ఎయిడ్, గాయ పడిన వారికి తక్షణ సహాయం, సురక్షిత రవాణా విధానాలపై వివరించారు. సీఐ మాట్లాడుతూ... ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే "గోల్డెన్ అవర్"లో సరైన చర్యలు తీసుకుంటే అనేక ప్రాణా లను కాపాడవచ్చని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మా త్రమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో సహాయం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాద స్థలంలో వేగవంతంగా స్పం దించడం, గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించడం, అంబులెన్స్ సేవ లను సమన్వయం చేయడం వంటి అం శాలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు, వీ లవ్ ఫౌం డేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# గిల్.. జిగేల్

## గుజరాత్‌ను గెలిపించిన కెప్టెన్

## కోల్‌కతాకు ఐదో ఓటమి

## గ్రీన్ పోరాటం వృథా




**అహ్మదాబాద్:** రెండు ఓటములతో ఈ ఐపీఎల్‌ను ఆరంభించిన గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం నిలకడగా దూసుకెళ్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (50 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 86) కళాత్మక బ్యాటింగ్‌తో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 5 వికెట్ల తేడాతో నెగ్గిం ది. జీటీకిది హ్యాట్రిక్ విజయం కాగా.. అటు కేకేఆర్ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఒకటి వర్షంతో రద్దుకాగా, మిగిలిన ఐదింటిలోనూ ఓడింది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందు గా కోల్‌కతా 20 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌటైంది. కామెరూన్ గ్రీన్ (55 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్లతో 79), పోవెల్ (20 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 27) మాత్రమే రాణించారు. రబాడకు మూడు.. సిరాజ్, అశోక్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో గుజరాత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 181 పరుగులు చేసింది. బట్లర్ (25), సుదర్శన్ (22) రాణించారు. వరుణ్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా గిల్ నిలిచాడు.శుభ్‌మన్ పోరాటం: ఓ మాదిరి ఛేదనను గుజరాత్ ఆత్మవిశ్వాసంతో ఆరంభించింది. అయినా కేకేఆర్ బౌలర్లు మధ్య ఓవర్లలో కట్టడి చేసేందుకు ప్రయత్నించారు. మ్యాచ్‌ను కాపాడుకునేందుకు చివరి ఓవర్ వరకు పోరాడినా టైటాన్స్‌దే పైచేయి అయ్యింది. ఓపెనర్లు గిల్, సుదర్శన్ ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగడంతో తొలి మూడు ఓవర్లలోనే స్కోరు 40కి చేరింది. ఆరో ఓవర్‌లో సుదర్శన్ వెనుదిరగడంతో తొలి వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అదే ఓవర్‌లో బట్లర్ 4,6,4తో పవర్‌ప్లేలో టైటాన్స్ 71/1 స్కోరుతో పటిష్టంగా నిలిచింది. కానీ మధ్య ఓవర్లలో కేకేఆర్ బౌలర్లు గుజరాత్‌ను కట్టుదిట్టం చేశారు. 27 బంతుల్లో గిల్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. అటు బట్లర్‌ను స్పిన్నర్ వరుణ్ అవుట్ చేశాడు. సుందర్ (13) కూడా విఫలమయ్యాడు. అయితే 17వ ఓవర్‌లో గ్రీన్ డైవింగ్ క్యాచ్‌తో గిల్ పోరాటం ముగిసింది. అప్పటికి సమీకరణం 18 బంతుల్లో 23 పరుగులకు చేరింది. చివరి ఓవర్లో ఆరు పరుగులు చేయాల్సి వచ్చింది. ఫిలిప్స్ (19)ను పేసర్ రమణ్‌దీప్ అవుట్ చేసినా మరో 2 బంతులుండగానే టైటాన్స్ మ్యాచ్‌ను ముగించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కోల్‌కతా ఇన్నింగ్స్‌లో ఎట్టకేలకు గ్రీన్ బ్యాట్ ఝుళిపించినా, అతడికి మరో ఎండ్‌లో సహకారం కరువైంది. దీనికి తోడు ఆఖర్లో గుజరాత్ బౌలర్లు 33 పరుగులే ఇచ్చి చివరి 6 వికెట్లు పడగొట్టారు. దీంతో కేకేఆర్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. కెప్టెన్ రహానె తొలి ఓవర్‌లోనే గోల్డెన్ డకౌట్ కాగా, రెండో ఓవర్‌లోనే రఘువంశీ (8) కూడా వెనుదిరిగాడు. ఇక అలెన్ స్థానంలో బరిలోకి దిగిన మరో ఓపెనర్ సైఫర్ట్ (19) నాలుగో ఓవర్‌లో రబాడకు చిక్కాడు. తద్వారా పవర్‌ప్లేను కేకేఆర్ 32/3 స్కోరుతో పేలవంగా ముగించింది. ఈ దశలో గ్రీన్–పోవెల్ అడపాదడపా బౌండరీలతో నాలుగో వికెట్‌కు 55 రన్స్ జోడించారు. 11వ ఓవర్‌లో పోవెల్ నిష్క్రమించాక గ్రీన్ జోరు పెంచాడు. 12వ ఓవర్‌లో స్పిన్నర్ రషీద్‌ను లక్ష్యంగా చేసుకుని 4,6,4తో 16 రన్స్ సాధించగా.. పేసర్ అశోక్ ఓవర్‌లో రెండు సిక్సర్లు బాది హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అదే ఊపుతో రషీద్ తర్వాతి ఓవర్‌లోనూ 6,4,6తో గ్రీన్ దూకుడు సాగించాడు. అయితే ఇదే ఓవర్‌లో అతడు స్టంప్, క్యాచ్ అవుట్ నుంచి తప్పించుకున్నాడు. కానీ 15వ ఓవర్ నుంచి టైటాన్స్ పేసర్లు పట్టు సాధించడంతో కేకేఆర్ ఆట లయ తప్పింది. వరుస ఓవర్లలో అనుకుల్ (9), రింకూ (1), రమణ్‌దీప్ (17), నరైన్ (0), కార్తీక్ త్యాగి (6) పెవిలియన్‌కు చేరడంతో గ్రీన్ క్రీజులో ఉన్నా లాభం లేకపోయింది. ఇక చివరి ఓవర్‌లో రషీద్ ఆరు పరుగులే ఇచ్చి గ్రీన్ వికెట్‌ను కూడా తీయడంతో కేకేఆర్ ఇన్నింగ్స్ ముగిసింది.

# నిజాయితీ గల దళిత అధికారిపై రాజకీయ కుట్ర

**ఎస్ఐ ప్రవీణ్ కుమార్ 'అటాచ్' పై ధర్మసమాజ్ పార్టీ ఆగ్రహం**

**జనోదయ : ఎల్కతుర్తి**

ఎల్కతుర్తి మండలంలో తనదైన శైలిలో సేవలందిస్తూ, ప్రజల మన్ననలు పొం దిన ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ని అక స్మాత్తుగా ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌కు అటా చ్ చేస్తూ తీసుకున్న నిర్ణయం వెనుక అగ్రకుల నాయకుల కుట్రలు ఉన్నాయ ని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ఆరోపించారు. ఒక దళిత అధికారి ఎదుగుదల చూడలేక, తమ అక్రమాలకు అడ్డు వస్తున్నారనే నెపంతోనే ఈ 'వేటు' వేయించారని ఆయన విమర్శించారు.

**కుట్రలు – కక్షపూరిత చర్యలు:**

ప్రవీణ్ కుమార్ బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు, యువత చైత న్యానికి ఎంతో కృషి చేశారు. ఎవరైనా సమస్యతో వస్తే రాజకీయాలకు అతీతంగా స్పందించి న్యాయం చేసే వారని ప్రజలు చెబుతున్నారు. అయితే, కొంతమంది స్థానిక అగ్రకుల నాయ కులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, ఆయన సహకరించడం లేదని అక్రమ ఆరోపణలు సృష్టించి పైస్థాయి అధికా రులను తప్పుదోవ పట్టించారని బొంకూరి రాజు పేర్కొన్నారు.

**ప్రజా వ్యతిరేక నిర్ణయం:**

సామాన్యులకు అందుబాటులో ఉండే అధికారిపై ఇలాంటి చర్యలు తీసుకోవ డం వల్ల ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై ఉన్న నమ్మకం సడలుతుందని ఆయన ఆవేద న వ్యక్తం చేశారు. గతంలోనూ ఇదే స్టేషన్‌లో దళిత అధికారులపై ఇటు వంటి కుట్రలు జరిగిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**ధర్మసమాజ్ పార్టీ డిమాండ్లు:**

నిష్పక్షపాత విచారణ: ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి. కుట్ర పూరితంగా జరిగిన ఈ అటాచ్‌మెంట్ ఉత్తర్వులను వెనక్కి తీసుకుని, ఆయనను తిరిగి ఎల్కతుర్తి



ఎస్ఐగా నియమించాలి.పోలీస్ వ్యవ స్థలో రాజకీయ నాయకుల, ముఖ్యంగా అగ్రకుల పెత్తనాన్ని అరికట్టి అధికా రులకు స్వేచ్ఛగా పనిచేసే అవకాశం కల్పించాలి. అన్యాయంగా ఇలా జర గడం వల్ల ప్రవీణ్ కుమార్‌కి న్యాయం జరిగే వరకు ధర్మసమాజ్ పార్టీ అండగా ఉంటుందని, అవసరమైతే ఆందోళనలు ఉధృతం చేస్తామని బొంకూరి రాజు హెచ్చరించారు.